ఘనంగా ఫలహార బండి ఊరేగింపు


ఊరిగింపులో పాల్గొన్న దేప సురేఖ భాస్కర్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం–సరూర్‌నగర్ డివిజన్ విజయపూరి కాలనీలోని మైసమ్మ అమ్మవారి ఫలహార బండి ఊరేగింపు ఘనంగా జరిగింది. ఉత్సవ కమిటీ అధ్యక్షులు పున్న గణేష్‌నేత, ప్రధాన కార్యదర్శి బండి మధుసూదర్‌రావు ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ కల్యాణం, బోనాలు సమర్పించారు. మూడు గుళ్ల నుంచి ఎన్టీఆర్‌నగర్‌లోని ఖిల్లా మైసమ్మ ఆలయం వరకు కొనసాగిన ఊరేగింపులో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్‌రెడ్డి, ఆర్‌కేపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జీహెచ్‌ఎంసీ మాజీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ దేప సురేఖ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్‌రెడ్డి, రమేష్, గట్ల రవీందర్, లక్ష్మీనారాయణ, జగన్నాథం, ధన్‌రాజ్‌గౌడ్, సైదులు, కళ్యాణ్, పున్న రమేష్, చంద్రమౌళి, సందీప్, అనుదీప్, హరీష్, దినేష్, సూర్యకాంత్, సంగం రమేష్, ఆనంద్, ఏవీ రావు, దుర్గాప్రసాద్, శ్రీకాంత్‌రెడ్డి, మహేందర్, బండి రాహుల్, భూపాల్‌రెడ్డి, యాదవ్‌రెడ్డి, లింగస్వామిగౌడ్ పాల్గొన్నారు.

శంకరమంచి రఘుశర్మకు సన్మానం


శంకరమంచి రఘుశర్మను సత్కరిస్తున్న సభ్యులు

దిల్‌సుఖ్‌నగర్: అమెరికాలో శ్రీసాయి దత్తపీఠం వ్యవస్థాపకులు, శంకరమంచి రఘు శర్మ హిందూ ధర్మ రక్షణ కోసం కృషి చేస్తున్నారని శృంగేరి ఆస్థాన పౌరాణికుడు డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి వెల్లడించారు. దర్శనం ఆధ్యాత్మిక వార్తా మాసపత్రిక సంపాదకులు మరుమాముల వెంకట రమణ శర్మ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్‌కేపురంలోని వాసవి కాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో బ్రహ్మశ్రీ శంకరమంచి రఘుశర్మను సత్కరించారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. శంకరమంచి రఘు శర్మ అమెరికాలో సనాతన ధర్మాన్ని పరివ్యాప్తంచేస్తూ, తెలుగు వారికి ఉపాధి, వసతి, ధార్మిక సేవ చేస్తూ గౌరవ ప్రతిష్టలు పొందుతున్నారన్నారు. వెంకట రమణ శర్మ మాట్లాడుతూ.. శంకరమంచి రఘు శర్మ అమెరికాలో శివ విష్ణు దేవాలయాల సముదాయాన్ని నిర్మించి అమెరికాలో హిందువులందరిని ఏకతాటిపై తెచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దత్తాత్రేయశర్మ, అష్టలక్ష్మి దేవాలయం చైర్మన్ సోమా సురేష్, ఫౌండర్ చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా, కార్యదర్శి జగన్, ప్రత్యంగిరా దేవాలయ సెక్రెటరీ మునిపల్లె శ్రీనివాస్, వేద పండితులు కాసుల చంద్ర శేఖర్ శర్మ, కాసుల రాధాకృష్ణ శర్మ, కొడకండ్ల రాధాకృష్ణ శర్మ పాల్గొన్నారు.

ధ్యానాంజనేయ ఆలయంలో పల్లవి ప్రశాంత్ పూజలు


పూజల్లో పాల్గొన్న పల్లవి ప్రశాంత్

చంపాపేట: చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామివారిని మంగళవారం బిగ్ బాస్ విన్నర్ పల్లవి ప్రశాంత్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ప్రశాంత్‌ను ఆశీర్వదించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు కొండ యాదగిరి, కర్మన్‌ఘాట్ పోచమ్మ ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు విశ్వనాథ్‌గౌడ్, నాయకులు గోపాల్ ముదిరాజ్, చేగోని మల్లేష్‌గౌడ్, జగదీష్‌గౌడ్, చందు యాదవ్, రాఘవేందర్ రెడ్డి, శ్రీధర్, రఘు, రమేష్ పాల్గొన్నారు.

‘హర్ ఘర్ తిరంగా’ను విజయవంతం చేయాలి

సైదాబాద్: హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి కోరారు. మంగళవారం ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతమధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఐఎస్‌సదన్ చౌరస్తాలో నిర్వహించిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరిలో జాతీయభావాన్ని పెంపొందించేందుకు ప్రేరణగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. స్వాతంత్ర దినోత్సవం రోజు అందరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, సుభాష్‌చందర్జీ, మధుకర్ రెడ్డి, సహదేవ్ యాదవ్, మూసారాంబాగ్ కార్పొరేటర్ బొక్కా భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.


సామూహిక జాతీయ గీతాలాపనలో పాల్గొన్న నాయకులు

భారతీయులకు అండగా నిలవాలి


ర్యాలీలో పాల్గొన్న మాధవీలత


దిల్‌సుఖ్‌నగర్‌లో ర్యాలీ

చైతన్యపురి: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడికి నిరసనగా యాంటి టెర్రరిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం దిల్‌సుఖ్‌నగర్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడిచేసిన సంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో బంగ్లాదేశ్‌లోని భారతీయులకు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, ఏటీఎఫ్ కన్వీనర్ బ్రహ్మచారి, సభ్యులు నవీన్, పవన్, సురేష్ పాల్గొన్నారు.

ఓల్డ్‌మలక్‌పేటలో..

చాదర్‌ఘాట్: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఓల్డ్‌మలక్‌పేటలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం శాంతిర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి హైదరాబాద్ బీజేపీ ఎంపీ కంటెస్టెడ్ నాయకురాలు మాధవీలత పాల్గొని మాట్లాడారు. హిందువులపై జరుగుతున్న దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు.

వీహెచ్‌పీ రాష్ట్ర కార్యవర్గంలో అనిల్‌కు చోటు



చంచల్‌గూడ: విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యవర్గంలో పాతబస్తీ మాదన్నపేటకు చెందిన రేగు అనిల్ కుమార్‌కు చోటు దక్కింది. ఇటీవల కామారెడ్డిలో జరిగిన విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యవర్గం సమావేశాల్లో పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు భోజనపల్లి నరసింహా మూర్తి ప్రకటించారు. వీహెచ్‌పీ ప్రచార ప్రసార విభాగం తెలంగాణ రాష్ట్ర సహ ప్రముఖ్ (రాష్ట్ర అధికార ప్రతినిధి)గా అనిల్ నియమితులయ్యారు.

దివ్యాంగులకు ట్రైసైకిళ్లు

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ పరిధి జిల్లెలగూడకు చెందిన దివ్యాంగులు విష్ణువర్ధన్, జంగయ్యలకు మంగళవారం క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ట్రైసైకిళ్లు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బ్యాటరీతో నడిచే ఈ సైకిళ్లు దివ్యాంగులకు ఎంతగానో ఉపయోగపతాయన్నారు. నియోజకవర్గంలోని దివ్యాంగుల కోసం ఈ వాహనాలను అందజేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఫ్లోర్‌లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కామేశ్ రెడ్డి, నాయకులు దీప్‌లాల్‌చౌహాన్, సిద్దాల అంజయ్య, లలితాజగన్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.


దివ్యాంగులకు ట్రైసైకిళ్లు అందజేస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

ఇదేనా స్వచ్ఛదనం..?



- కొన్ని ప్రాంతాల్లోనే చెత్త తరలింపు
- పేరుకుపోయిన వ్యర్థాలు
- అటు వైపు కన్నెత్తి చూడని అధికారులు
- ప్రత్యేక కార్యక్రమంలో ఫొటోలకే పరిమితమంటూ విమర్శలు

మలక్‌పేట: స్వచ్ఛదనం పచ్చదనం పేరుతో చేపట్టిన కార్యక్రమంలో కాలనీలు, బస్తీల్లో పేరుకుపోయిన చెత్తకుప్పలు, వ్యర్థాలు తరలింపు, ఈగలు, దోమల నివారణ, మొక్కలు పెంపకంపై అవగాహన కల్పించారు. ఐదు రోజులు పాటు నిర్వహించిన కార్యక్రమంలో పలు కాలనీల్లో ఎక్కడి చెత్త అక్కడే, రోడ్లపై మురుగు, భవన నిర్మాణ వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. మూసారంబాగ్‌డివిజన్‌లో ఈస్ట్‌ప్రశాంత్‌నగర్, శాలివాహననగర్, ఎస్‌బీహెచ్‌కాలనీలలో చెత్త, మట్టికుప్పలు, వ్యర్థాలు పేరుకుపోయాయి. కాలనీ ప్రధాన రహదారులలో కన్పించే వాటిని మాత్రమే తొలగించి అంతర్గత రోడ్లపై ఉన్న వాటిని తొలగించకపోవడంతో కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేవలం ఫొటోలకు ఫోజులిచేందుకే అధికారులు హడావుడి చేస్తున్నారని క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమం అమలు కాలేదని పలు కాలనీలవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


ఎస్‌బీహెచ్ కాలనీ పార్కు ఎదుట పేరుకుపోయిన వ్యర్థాలు


ఈస్ట్ ప్రశాంత్‌నగర్‌లో మట్టికుప్పలు, చెత్త చెదారం

హయత్‌నగర్ డివిజన్ పరిధిలో..

హయత్‌నగర్: స్వచ్ఛదనం పచ్చదనం అంటూ కార్యక్రమాలు నిర్వహించిన జీహెచ్‌ఎంసీ అధికారులు క్షేత్రస్థాయిలో అమలు పర్చడంలో విఫలమయ్యారని హయత్‌నగర్ డివిజన్ వాసులు ఆరోపిస్తున్నారు. వివిధ కాలనీల్లో ఎటు చూసినా చెత్త కుప్పలే దర్శనస్తున్నాయి. చెత్త పేరుకుపోవడానికి గల కారణాలపై ఆరా తీయకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు ఫొటోలకు ఫోలిచ్చి చేతులు దులిపేసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. హయత్‌నగర్‌లోని ప్రధాన రోడ్డుకు వెళ్లే దారిలో అయ్యప్ప కాలనీ మలుపులో భారీగా చెత్త పేరుకుపోయింది. అందులో నుంచి వస్తున్న దుర్వాసనతో రోగాల బారిన పడుతున్నామని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఆయా కాలనీల్లో పేరుకుపోయిన చెత్తను తరలించేలా చర్యలు తీసుకోవాలని కాలనీలవాసులు ప్రజలు కోరుతున్నారు.

నాగోలు డివిజన్‌లో..

నాగోలు: నాగోలు డివిజన్‌లో పలు కాలనీలోనూ చెత్త కుప్పలు దర్శనమిస్తున్నారు. బండ్లగూడ విజయ్‌గార్డెన్స్‌కాలనీలో పార్క్‌లో గత వారం రోజులుగా సిబ్బంది పార్క్‌లో పేరుకుపోయిన చెత్తను తొలగించి గేట్‌ముందు పోగుచేయడంతో డంపింగ్‌యార్డును తలపిస్తోంది. ఇటీవల కురుస్తున్న వర్షానికి పేరుకుపోయిన చెత్తతో దుర్వాసన వస్తోందని స్థానికులు, పార్కుకు వచ్చే సందర్శకులు వాపోతున్నారు. స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా అన్ని వ్యర్థాలు తొలగించామన్నా అధికారులకు ఈ ప్రాంతంలో కనిపించలేదా అన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అదే కాలనీలో నిత్యం పర్యటించే జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య కార్మికులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.


నాగోలు బండ్లగూడ విజయ్‌గార్డెన్ పార్క్ ముందు పేరుకుపోయిన చెత్త

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరల వివరాలు.. టమోటా రూ.21, వంకాయ రూ.40, బెండ రూ.23, పచ్చిమిర్చి రూ.50, కాకరకాయ రూ.32, బీరకాయ రూ.28, కాలిఫ్లవర్ రూ.23, క్యాబేజీ రూ.23, క్యారెట్ రూ.40, దొండ రూ.35, ఆలుగడ్డ రూ.37, ఉల్లిగడ్డ రూ.34, గోకరకాయ రూ.28, దోసకాయ రూ.15, సొరకాయ రూ11, పొట్లకాయ రూ.19, అరటికాయ రూ.09, చిక్కుడుకాయ రూ.55, అర్వి రూ.40, మునగ రూ.28, చిలుకడ దుంప రూ.45, బీట్‌రూట్ రూ.28, కీర రూ.23, బీన్స్ రూ.50, క్యాప్సికమ్ రూ.50. ఈ ధరలు బుధవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

బెల్టులు, బ్యాడ్జీల అందజేత

మన్సూరాబాద్: మన్సూరాబాద్ చౌరస్తా సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బీఆర్‌ఎస్ మన్సూరాబాద్ డివిజన్ మాజీ అధ్యక్షుడు పోచబోయిన జగదీష్ యాదవ్ మంగళవారం ఉచితంగా బెల్టులు, బ్యాడ్జీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, నరేష్‌యాదవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

నాగోలు: గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం ..ఎల్‌బీనగర్‌లోని భరత్ పెట్రోల్ బంక్ సమీపంలో సాగర్‌రింగ్ రోడ్డు నుంచి చింతల్‌కుంట మార్గంలో గుర్తు తెలియని వ్యక్తి (50) మృతి చెంది ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించేందుకు యత్నించగా ఎలాంటి ఆధారాలు లభించలేదు. ఫుట్‌పాత్‌పై ఉంటూ అనారోగ్యంతో మృతి చెంది ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

మలక్‌పేట: ఆపదలో ఉన్న పేదలకు సీఎంఆర్‌ఎఫ్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. నియోజవర్గ పరిధిలోని ఆజంపుర, ఓల్డ్‌మలక్‌పేట, మూసారంబాగ్, సైదాబాగ్, ఛావుని, అక్బర్‌బాగ్ డివిజన్లకు చెందిన 28 మందికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంగళవారం ఆయన పంజేషాహలోని క్యాంపు కార్యాలయంలో అందజేసి మాట్లాడారు. అర్హులంతా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించబోం


డా. కృష్ణతో మాట్లాడుతున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

వనస్థలిపురం: వనస్థలిపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగుల పట్ల వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలు ఫిర్యాదులు వస్తున్నాయని, దీనిని సహించేది లేదని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి ఎన్జీవోస్ కాలనీలోని వనస్థలిపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని మంగళవారం ఆయన సందర్శించి వైద్యులు కృష్ణతో మాట్లాడారు. అన్ని సౌకర్యాలతో కూడిన ప్రభుత్వ ఆసుపత్రి అందుబాటులో ఉన్నా రోగులకు సరైన సేవలు అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయన్నారు. ఆస్పత్రి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించడం బాధ్యతగా భావించాలన్నారు.

సందడిగా ‘బంజారా తీజ్ ఫెస్ట్’

చైతన్యపురి: బంజారాలు ప్రకృతిని పూజించేందుకు చిహ్నమే బంజారా తీజ్ ఫెస్ట్ విశేషం అని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భుక్యా సంజీవ్ నాయక్ అన్నారు. మంగళవారం సాయంత్రం సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్‌పై బంజారా తీజ్ ఫెస్ట్ సందడిగా జరిగింది. ఈ సందర్భంగా ప్రదర్శించిన బంజారా నృత్యాలు, బ్యాండ్ మేళాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సంజీవ్‌నాయక్ మాట్లాడుతూ.. భారతదేశంలోని 15 కోట్ల బంజారాలకు అతి పెద్ద పండుగ తీజ్ అని ఇంత పెద్ద పండుగను ప్రభుత్వాలు భారత జాతి సంస్కృతిలో భాగమైన తీజ్‌ను విస్మరించటం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో సేవ్యానాయక్, అజయ్ నాయక్, కళ్యాణ్ నాయక్, లక్ష్మణ్‌నాయక్, మాతృనాయక్, రమనాయక్, శ్రీనునాయక్, బాలు నాయక్, రాజా రాథోడ్ పాల్గొన్నారు.

కార్పొరేషన్ పటిష్టతకు కృషి


ఎం.వీరయ్య

చాదర్‌ఘాట్: రాష్ట్రంలో ఉన్న వికలాంగుల సహకార సంస్థకు చెందిన ఆస్తులు కాపాడుకుంటామని ఎవరు కబ్జాలు చేసినా చర్యలు తీసుకుంటామని వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ఎం.వీరయ్య హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొన్ని జిల్లాల్లో సంస్థ ఆస్తులు కబ్జాకు గురైనట్లు తెలిసిందని వాటిపై విచారణ జరిపిస్తామన్నారు. కబ్జాలకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని త్వరలో జిల్లాల పర్యటన చేసి సంస్థ సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టి తీసుకెళ్లి కార్పొరేషన్ పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం



బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్‌లో మంగళవారం మేయర్ చిగురింత పారిజాత నర్సింహరెడ్డి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. నాదర్‌గుల్ 9వ డివిజన్‌లోని జెడ్పీ ఉన్నత పాఠశాల వద్ద డ్రైనేజీ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ నిమ్మల సునీతతో కలిసి ప్రారంభించారు. అదేవిధంగా మల్లాపూర్ 14వ డివిజన్‌లో సీసీరోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ జెనిగె భారతమ్మతో కలిసి ఆమె ప్రారంభించారు. కార్పొరేషన్‌లోని అన్ని డివిజన్‌లలో ప్రాధాన్యతతో అభివృద్ధి కార్యక్రమాలను శరవేగంగా కొనసాగిస్తున్నామని మేయర్ పారిజాత పేర్కొన్నారు. డీఈఈ జ్యోతిరెడ్డి, ఏఈఈ వినీల్‌గౌడ్, కార్పొరేటర్లు తోట శ్రీధర్‌రెడ్డి, గూడెపు ఇంద్రసేన, నాయకులు బంగారు బాబు, బంగారు అశోక్, జెనిగె కొమురయ్య, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి రిమాండ్


వివరాలు వెల్లడిస్తున్న ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి

హస్తినాపురం: చోరీలకు పాల్పడి తప్పించుకుని తిరుగుతున్న వ్యక్తిని రిమాండ్‌కు తరలించిన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి వివరాల ప్రకారం.. కరీంనగర్ పట్టణానికి చెందిన ఎదునూరి అనిల్‌కుమార్ (37) బౌన్సర్ (ప్రైవేట్ సెక్యూరిటీ) గా పనిచేస్తూ సరూర్‌నగర్ పోస్టాఫీస్ వద్ద ఇల్లు అద్దెకు తీసుకుని నివసిస్తున్నాడు. ఈ నెల 6న ఎన్జీవోస్ కాలనీలో టైలర్ షాపు తాళం పగులగొట్టి దొంగతనానికి పాల్పడ్డాడు. యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు అనిల్ కుమార్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా వనస్థలిపురం, తిరుమలగిరి, చైతన్యపురి, పోలీస్‌స్టేషన్, జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ల పరిధిల్లో దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకోవడంతో రిమాండ్‌కు తరలించామన్నారు.

రేపటి నుంచి పౌరాణిక పద్య నాటిక పోటీలు

వనస్థలిపురం: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ అండ్ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి 18 వరకు వనస్థలిపురం ఎన్జీవోస్‌కాలనీలోని చంద్రకళా వేదికపై నవమ ఆహ్వాన పౌరాణిక పద్యనాటిక పోటీలను నిర్వహిస్తున్నట్లు సమాఖ్య కన్వీనర్ వి.వి.సుబ్బారావు, అధ్యక్షులు పంపన వెంకటేశ్వర్‌రావు తెలిపారు. 15న కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన నవక్రాంతి కల్చరల్ అసోసియేషన్ వారిచే భక్తప్రహ్లాద, ఖమ్మం కల్చరల్ అసోసియేషన్ వారిచే బ్రహ్మర్షి విశ్వామిత్ర, 16న పటాన్ చెరువు చెందిన టీబీఆర్ ఆర్ట్స్ వారిచే స్వామి అయ్యప్ప, జడ్చర్ల నవజ్యోతి కళామండలి వారిచే మైరావణ, 17న కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన ఏఏటీఎం వారిచే రామభక్త హనుమాన్, నిజాంపేటకు చెందిన శ్రీ రామకృష్ణ నాట్యమండలి వారిచే శ్రీకృష్ణాంజనేయ యుద్ధం, 18న రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్య వారిచే శ్రీకృష్ణ రాయభారం కార్యక్రమాలు ఉంటాయన్నారు. ప్రతి పద్య నాటికకు రూ. 15 వేల పారితోషికం, ఉత్తమ ప్రదర్శనకు రూ. 10 వేలు, ఉత్తమ ద్వితీయ ప్రదర్శనకు రూ. 5 వేలు, ఉత్తమ తృతీయ ప్రదర్శనకు రూ. 3 వేలు నగదు అందజేస్తారన్నారు.

కుంగిన మ్యాన్‌హోల్ పరిశీలన


కుంగిన మ్యాన్‌హోల్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ అధికారులు

నాగోలు: కొత్తపేట డివిజన్ పరిధిలోని ధ్వంసమైన మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు చేయించాలని కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ అధికారులకు సూచించారు. ఎస్‌ఆర్‌ఎల్ కాలనీ ప్రధాన రోడ్డు మార్గంలోని మ్యాన్‌హోల్ కుంగి ప్రమాదకరంగా మారినట్లు విషయం తెలుసుకున్న కార్పొరేటర్ మంగళవారం జలమండలి అధికారులు సీజీఎం నాగేందర్, డీజీఎం రవీందర్ వర్మ తో కలిసి పరిశీలించారు. కాలనీలో వెళ్లడానికి ప్రధాన మార్గం కావడంతో ప్రజల ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. స్పందించిన అధికారులు మ్యాన్‌హోల్‌కు మరమ్మతు పనులు చేపట్టారు. కార్పొరేటర్ వెంట జలమండలి అధికారులు మేనేజర్ స్రవంతి రెడ్డి, ఆరీఫ్, దయాకర్, కాలనీ అధ్యక్షుడు సుధాకర్, యాదయ్య, నాయకులు మంచి రాజేష్, అశ్విన్ సింగ్, భరత్ రెడ్డి ఉన్నారు.

ప్రభుత్వ స్థలం కబ్జాకు యత్నం

అడ్డుకున్న రెవెన్యూ అధికారులు


కాలనీవాసులతో మాట్లాడుతున్న ఆర్ఐ యాదగిరి

మన్సూరాబాద్: ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తున్నట్లు సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు పనులను అడ్డుకున్నారు. సరూర్‌నగర్ మండల పరిధి మన్సూరాబాద్ గ్రామ సర్వే నెంబర్ 4లోని ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు జేసీబీతో చదును చేస్తున్నారు. ఫిర్యాదు అందుకున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యాదగిరి ఘటనా స్థలానికి వెళ్లి పనులు నిలిపివేశారు. మరోమారు పనులు చేపడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ.. ప్రభుత్వ స్థలమని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసిన కబ్జాదారులు యత్నించడంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

ఫార్మాసిస్ట్ కుటుంబానికి ఆర్థికసాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న అసోసియేషన్ నేతలు

మన్సూరాబాద్: దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన ఫార్మాసిస్ట్ చెరుకు శ్రీనివాస్ అకాల మరణంతో వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు రంగారెడ్డి జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పెండెం కృష్ణకుమార్ పిలుపు మేరకు ఫార్మాసిస్టులు తమ వంతు చేయూతనందించారు. మెడికల్‌షాపు యజమానుల నుంచి విరాళాలంగా సేకరించిన రూ.25 వేల చెక్కును మంగళవారం శ్రీనివాస్ సతీమణి స్రవంతికి అసోసియేషన్ అధ్యక్షుడు పెండెం కృష్ణకుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, శ్రీనివాసులు, శ్రీనివాస్‌గౌడ్ మధుసూదన్, నాగరాజు, వివేకానంద, సైదులు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు సహకరించండి


ఇన్‌స్పెక్టర్ నరేష్ సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

మలక్‌పేట: శాంతి భద్రతలకు ప్రజలంతా సహకరించాలని ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేష్ అన్నారు. మలక్‌పేట ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు మంగళవారం ఆయనను కలిసి సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. గంజాయి లాంటి మత్తు పదార్థాలు వినియోగం అరికట్టడం, నేరాలను అదుపు చేయడానికి కాలనీ సంక్షేమ సంఘాలు, పీస్ కమిటీలు, వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు సహకారం అందించాలన్నారు. ఇన్‌స్పెక్టర్‌ను కలిసిన వారిలో సురేందర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సురేందర్ ఉన్నారు.

రేపు ఉచిత మెగా వైద్య శిబిరం

కాచిగూడ: మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ బోర్డు ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన కాచిగూడలోని మున్నూరు కాపు భవన్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ బోర్డు చైర్మన్ ప్రొ. ఎం.వెంకట్‌రావు తెలిపారు. ఈ శిబిరంలో రాండమ్ బ్లెడ్ షుగర్, బీపీ, ఈసీజీ, 2డి ఎకో, వెయిట్, ఐ చెకప్, డెంటల్ చెకప్, కార్డియాలజీ, గైనకాలజీ, ఆర్థో, జనరల్ ఫిజీషియన్, స్కిన్ పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. వివరాలకు ఫోన్ నం: 040-24659405, 94916 27404.